# TELUGU

***Maximum Marks: 80***
***Time Allowed: Three Hours***

*(Candidates are allowed **additional 15 minutes** for **only** reading the paper. They must **NOT** start writing during this time.)*

*Answer **Questions 1, 2 and 3 in Section A** and **four** questions from **Section B** on **any three** out of the four prescribed textbooks.*

*The intended marks for questions or parts of questions are given in brackets [ ].*

## SECTION A
## LANGUAGE - 40 MARKS

**Question 1** **[15]**

**Write a composition in approximately 400 words in Telugu on any *one* of the topics given below.**

**ఈ క్రింది వానిలో ఏదేని ఒక అంశముపై సుమారు 400 మాటలలో వ్యాస రచన చేయుము.**

(i) ఒక వార్తా పత్రికలోని వార్త నీలో సంఘసేవ చేయాలన్న కోరికను కలుగచేసింది. ఆ వార్తంశమేమిటో తెలిపి అది నిన్ను ఏ విధముగా ప్రభావితము చేసినదో వ్యాసరూపములో వ్రాయుము.

(ii) 'కలిసి కట్టుగా పని చేస్తే, చేయలేని పని ఏదీ లేదు' ఈ వాక్యాన్ని సమర్ధిస్తూ ఒక ఉదంతము వ్రాయుము.

(iii) 'జ్ఞాన సముపార్జనకు విద్యార్థి దశలో విస్తృత పఠనము చాలా అవసరము' - నీవు ఈ మధ్య పఠించిన ఒక స్వాతంత్ర్య సమరయోధుని చరిత్ర మరియు అతని త్యాగాలను వివరిస్తూ వ్రాయుము.

**This Paper consists of 11 printed pages and one blank page.**


© *Copyright reserved.*

(iv) బాగా చదువుకున్న పౌరులు ఉద్యోగ రీత్యా విదేశాలకు తరలి పోతున్నారు. ఇటువంటి చర్య వల్ల భారత దేశ అభివృద్ధి కుంటు పడుతుంది. ఈ విషయమును చర్చిస్తూ నీ అభిప్రాయమును వ్యాసరూపంలో వ్రాయి.

(v) 'వృక్ష సంపదను కాపాడుకోవడం, ప్రతి పౌరుని కర్తవ్యము మరియు సమిష్టి బాధ్యత' ఈ విషయమును వివరిస్తూ వ్యాస రూపములో నీ అభిప్రాయము తెలుపుము.

(vi) క్రింద ఇవ్వబడిన విషయములలో ఏదేని ఒక దానిని ఎన్నుకొని మౌలికాంశాలతో కూడిన వివరములు వ్రాయి.

(a) మారుతున్న సమాజములో స్త్రీ ఉద్యోగావకాశాలు

(b) మన దేశంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత

**Question 2**

**Read the passage given below carefully and answer the questions that follow, using your own words in Telugu.**

**ఈ క్రింది వచనమును జాగ్రత్తగా చదివి దానిని అనుసరించి ఇచ్చిన ప్రశ్నలకు నీ సొంత మాటలతో సమాధానము వ్రాయుము.**

బళ్ళారి రాఘవ నటుడు, నాటక కర్త. అంతే కాదు నాటక కళను శోధించిన శాస్త్రవేత్త. కళామతల్లికి బళ్ళారి రాఘవ చేసిన సేవ మరువలేనిది. 30 సంవత్సరాల నాటకానుభవంతో కళారంగానికి గౌరవ ప్రపత్తులు తెచ్చిన వ్యక్తి. విశ్వకవి రవీంద్ర నాధ్ ఠాగూర్, మహాత్మా గాంధీల మెప్పు పొందిన నటుడు. తన ప్రదర్శనలతో ఆంధ్ర రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలలో, దేశాలలో ఖ్యాతి పొందాడు. స్త్రీల పాత్రలను స్త్రీలే ధరించాలని, పురుషులు స్త్రీ వేషం వేసి ప్రదర్శనలు ఇవ్వరాదని ఆయన పట్టుదల. బళ్ళారి రాఘవకు బాల్యం నుంచి నాటకాల పట్ల ఆసక్తి ఉంది. చిన్ననాడు చూసిన హరిశ్చంద్ర, లంకాదహనం, కంసవధ నాటకాలు, రాఘవ హృదయంలో నటించాలనే ఊహలు పెంచాయి. 12 సంవత్సరాల వయస్సులోనే రంగస్థలం మీద అడుగు పెట్టాడు. 14 సంవత్సరాల వయస్సుకే నాటక విమర్శకుడిగా రూపొందాడు. బళ్ళారి రాఘవ విద్యాభ్యాసం మెట్రికులేషన్ వరకు బళ్లారిలోను, డిగ్రీ మద్రాసులోని క్రిస్టియన్ కాలేజిలోను జరిగింది. చదువుచున్న రోజులలోనే కన్నడ, ఇంగ్లీషు, తెలుగు నాటకాల్లో

నటించేవాడు. 'మర్చెంట్ అఫ్ వెన్నిస్' లో షైలాక్, 'హేమ్లెట్' లో హేమ్లెట్ గానూ 'ఒథెల్లో' లో ఒథెల్లో గానూ నటించి షేక్స్ పిరియన్ నటుడిగా పేరు తెచ్చుకొన్నాడు.

బి. ఎల్. పూర్తి చేసిన తరువాత, కర్నూలుకు చెందిన కృష్ణమ్మతో వివాహం అయింది. 1906 లో రాఘవ న్యాయవాది వృత్తి ప్రారంభించినప్పటికీ ఆయన మనస్సు ఎప్పుడు నాటక రంగంపైనే ఉండేది. బళ్లారిలో షేక్స్ పిరియన్ క్లబ్బు స్థాపించి, అనేక ఇంగ్లీషు నాటకాలు ప్రదర్శిండం జరిగింది. అదే సమయంలో కోలాహలం శ్రీనివాసరావు 'సుమనోరమ సభ' నాటకాల్లో నటించటానికి రాఘవను ఆహ్వానించడం, రాఘవ అందులో చేరడంతో క్రమేణా 'షేక్స్ పిరియన్ క్లబ్' అంతరించి పోయింది. 'సుమనోరమ సభ' పక్షాన రాఘవ నటించిన మొదటి నాటకం 'సునందినీ పరిణయం'. ఈ నాటకంలో సమతి అనే 70 ఏళ్ళ వృద్ధ ప్రాత్రలో నటించాడు. అప్పటికి ఆయన వయస్సు 27 సంవత్సరాలు. రాఘవ దానిని సమర్థంగా నటించి, ప్రజల మన్నలను చూరకొన్నారు.

ఆ రోజుల్లో పౌరాణిక నాటకాలకు విశేషాధారణ ఉన్నప్పటికీ ప్రారంభంలో రాఘవ ఆసక్తి కనబర్చ లేదు. అనుకోని సంఘటన కారణంగా ఒక నాటకంలో ధర్మరాజు పాత్ర వేయవలసి వచ్చినది. దానిలో ఆయన నటనా జీవితం మరోమలుపు తిరిగింది. 1914 డిసెంబరులో మద్రాసులో జాతీయ కాంగ్రెసు మహాసభలలో ఆయన ధరించిన 'కీచక వధ' నాటకంలోని కీచకుని పాత్ర అందరి మెప్పును పొందింది. దేశంలోనేకాక విదేశాల్లో కూడా తన నటనతో రాఘవ పేరు గడించాడు. 1928 లో రెండు నెలల పాటు ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాలలో పర్యటించి ప్రదర్శనలిచ్చారు. అమెరికా, రష్యాల నుంచి కూడా ప్రదర్శనలకు ఆహ్వానాలను అందుకున్న విశిష్ట నటుడాయన.

'స్త్రీల పాత్రలు స్త్రీలే ధరించాలి, నాటకాల ప్రదర్శనకు గాను ప్రత్యేక థియేటర్లను నిర్మించాలి' అంటూ రాఘవ నొక్కి వక్కాణించాడు. సాంఘిక నాటకాల అవసరాన్ని గుర్తించి రాష్ట్రం నలుమూలలా ప్రచారం చేశారు. రాఘవ ప్రేరణతో అనేక మంది స్త్రీలు నటించడానికి ముందుకు రావడంతో పెద్ద గొగ్గోలు పుట్టింది. అప్పట్లో స్త్రీలు పురుషులు కలిసి మెలిసి తిరగడం విడ్డురంగా ఉండేది. ఆయన ప్రోత్సాహంతో అనేక కుటుంబ స్త్రీలు ధైర్యంగా నాటక ప్రదర్శనల్లో పాల్గొన్నారు. వారిలో మాడపాటి సరోజినీ, కొమ్మూరి పద్మావతి, కొప్పరపు సరోజినీ, అన్నపూర్ణ, వరదాబాయి ముఖ్యులు. వీరు ఆ తరువాత నాటక రంగంలో ప్రముఖ నటీమణులుగా పేరు పొందారు. నాటక రంగంలో కాంట్రాక్టు పద్ధతిని తీవ్రంగా వ్యతిరేకించాడు రాఘవ. నాటక రంగంలో శిక్షణ కూడా ఉండాలని ఆయన అభిప్రాయపడేవాడు.

(i) పౌరాణిక నాటకాలలో ఆయన ప్రవేశం వలన, ఎటువంటి మార్పు ఆయన జీవితంలో కలిగింది? [3]

(ii) 'షేక్స్ పిరియన్ క్లబ్' అంతరించిపోవడానికి గల కారణాలేవి? [3]

(iii) ఆయన నాటకాల పాత్రలలో ప్రజల మెప్పు పొందిన పాత్ర ఏది? ఏ ఏ భాష నాటక రంగాలలో ఆయన కీర్తి పొందారు? [3]

(iv)

(a) ఏ వయస్సులో రాఘువ నాటక విమర్శకుడు అయ్యాడు? [1]

(1) 13వ ఏట

(2) 12వ ఏట

(3) 16వ ఏట

(4) 14వ ఏట

(b) రాఘువ బళ్లారిలో సాధించిన విద్యార్హత ఏది? [1]

(1) డిగ్రీ

(2) పదవ తరగతి

(3) మెట్రిక్యులేషన్

(4) పైనవి ఏవీ కావు

(c) రాఘువ రాష్ట్రంలో నలుదిక్కులా ఏమి ప్రచారం చేసాడు? [1]

(1) స్త్రీలు ఉద్యోగం చేయాలని

(2) స్త్రీలు ఇంట్లో ఉండాలని

(3) స్త్రీలు చదవకూడదని

(4) సాంఘీక నాటకాల అవసరాన్ని

(v)

(a) రాఘువ బళ్లారిలో ఏ సంస్థను స్థాపించాడు? [1]

(1) సుమనోరమ సభ

(2) షేక్స్ పిరియన్ క్లబ్

(3) నాటక మండలి

(4) నాట్య కళాశాల

(b) నాటక రంగంలో ఏ విషయం పై రాఘువ ఎక్కువగా దృష్టి పెట్టారు? [1]

(1) నాటక రంగంలో స్రీలు ఉండకూడదని

(2) నాటకరంగంలో స్త్రీలు ఉండాలని

(3) తల్లిగా ఉన్న స్త్రీలు నాటక రంగంలో ఉండకూడదని

(4) వార్థక్యంలో ఉన్న స్త్రీలు నాటక రంగంలో ఉండకూడదని

(c) నాటక రంగంలో ఏ విషయాన్ని రాఘువ వ్యతిరేకించాడు? [1]

(1) కాంట్రాక్ట్ పద్ధతిని

(2) స్త్రీల పాత్రలు స్త్రీలే వేయాలని

(3) సాంఘిక నాటకాలను

(4) పౌరాణిక నాటకాలను

**Question 3**

**(A) Correct the following sentences and rewrite as per the instructions given.**

**క్రింద ఇవ్వబడిన వాక్యాలను నిర్దేశించిన విధంగా వ్రాయండి.**

(i) క్రింది గద్యములో తప్పులను సరిచేసి వ్రాయుము [1]

బస్సు ఎక్కుదామని పరిగెత్తుకుని వెళ్లిన రాము పడిపోయింది

(ii) క్రింది ఖాళీలను సరియైన శబ్దముతో పూరించండి [1]

పరిశ్రమలు అభివృద్ధి చెందితే దేశ ____________తొలగిపోతుంది.

(iii) క్రింద ఇవ్వబడిన వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించి వ్రాయుము [1]

(a) మంచి ప్రవర్తన గలవారు అందరి చేత కొనియాడ బడుతుంది

(b) మంచి ప్రవర్తన గలవారు అందరి చేత కొనియాడ బడుతాడు

(c) మంచి ప్రవర్తన గలవారు అందరి చేత కొనియాడ బడుతారు

(d) మంచి ప్రవర్తన లేనివారు అందరి చేత కొనియాడ బడుతారు

(iv) క్రింద ఇవ్వబడిన వాటిలోతప్పుగా ఇవ్వబడిన వాక్యాన్ని గుర్తించి వ్రాయుము [1]

(a) అమ్మ బోతే అడవి, కొనబోతే కొరివి

(b) ఇంట్లో పెండ్లి అయితే ఊర్లో పిల్లులకు హడావుడి

(c) ఇదుగో పులి అంటే, అదుగో తోక అన్నట్లు

(d) ఇల్లు పీకి పందిరేసినట్లు

(v) క్రింద ఇవ్వబడిన వాక్యాలలో గీత గీయబడిన పదానికి బదులుగా సరైన పదము ఎంచుకో [1]

ఉయ్యాలలో కళ్లద్దాలు ఉంచి ఊరంతా వెదికినట్లు

(a) కోతిని

(b) పుస్తకం

(c) బిడ్డను

(d) సంచీ

**(B) Use the idioms in the sentences as per the instructions given.**

నిర్దేశించిన విధంగా క్రింద ఇవ్వబడిన జాతీయాలను వాక్యములలో ప్రయోగించండి.

(i) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని ఉపయోగించి సొంత వాక్యము వ్రాయండి [1]

ఆయువుపట్టు

(ii) క్రింద ఇవ్వబడిన జాతీయాన్ని ఉపయోగించి సొంత వాక్యము వ్రాయండి [1]

నరక ప్రాయము

(iii) క్రింద ఇవ్వబడిన వాక్యంలో ఖాళీలను పూర్తి చేయడానికి సరిపోయే జాతీయాన్నిఎన్నుకోండి [1]

ఝాన్సీ లక్ష్మి భాయి వీర వనితలలో__________ వంటిది.

(a) వెండిమెరుపు

(b) ఇత్తడి శోభ

(c) మణిపూస

(d) మల్లెపూవు

(iv) క్రింద ఇవ్వబడిన వాక్యానికి సరిపోయే ఒక జాతీయాన్ని ఎన్నుకోండి [1]

గాంధీజీ ప్రారంభించిన సత్యాగ్రహమును చూచిన ఆంగ్లేయులకు భయము వేసింది

(a) అతిశయోక్తి కలిగింది

(b) గుండెల్లో రాయి బడింది

(c) కళకళ లాడింది

(d) మైమరచిపోవుట

(v) క్రింద ఇవ్వబడిన జాతీయానికి సరైన అర్థాన్ని గుర్తించండి [1]

కన్నుకుట్టడం అంటే______________.

(a) కన్ను మూసుకోవడం

(b) కన్ను తెరుచుకోవడం

(c) అసూయ కలగడం

(d) చీమ కుట్టడం

## SECTION B
## LITERATURE - 40 MARKS

*Answer **four** questions from this section on **any three** out of the four prescribed textbooks.*

నీవు చదివిన ఏదేని మూడు పుస్తకాలలో, కనీసము ఒక్కొక్క పుస్తమును నుండి ఒక్కో ప్రశ్నను తప్పని సరిగా గ్రహించి మొత్తము నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము

### గద్య మందారం (GADYA MANDARAM)

**Question 4**

ఈ క్రింది వాక్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము

"పోరా| నేను సుఘరింటునే, నీకేంరా బహద్దర్కి, సెలవిచ్చాను ఫో " అంది అవ్వ, వాడు పళ్ళు బిగించి కొరకొర చూసి చీకట్లో నడిచి, అక్కడ ఖాండ్రించి వుమ్మేసి చక్కా పోయాడు.

(i) రచయిత కృష్ణ శాస్త్రి ఎటువంటి కవిత్వంలో ప్రఖ్యాతుడు? [1]

(ii) రచయిత ప్రస్తుత కథలో ఏమి ఆవిష్కరించారు? [2]

(iii) అవ్వ పేరేమిటి? పేరు పెట్టి పిల్చినప్పుడు ఆమె స్పందన ఎటువంటిది? [2]

(iv) తీర్థంలో అవ్వ ఎందువల్ల తప్పిపోయింది? [5]

**Question 5** [10]

'అర్రు కడిగిన ఎద్దు' రచయిత రచించే పాత్రలు ఎటువంటివి. ఆయన ఏ రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి లభించింది? ప్రస్తుత కథలోని అంశాలు ఏవో విశదీకరించుము?

**Question 6** [10]

'అన్యాయంగా అనుమతి లేకుండా యింటిని ఆక్రమించుకున్నావు' అన్న చీమ మాటలకు రాక్షసాకారం ఏ విధముగా స్పందించింది?

## పద్య మందారం (PADYA MANDARAM)

**Question 7**

ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము

'కారణము లేని కలహంబు గరుణలేమి
పరవధూ పరధన వాంఛ బంధం సాధు
జనములం దసహిష్ణుత్వ మనఁగ జగతిఁ
బ్రకృతి సిద్ధంబు లివి దుష్టనికరమునకు'

(i) ప్రస్తుత పద్యము ఏ గ్రంధములోనిది? కవి ఏ కాలమునకు చెందినవాడు? [1]

(ii) పాఠ్య ఉద్దేశమును తెలుపుము. [2]

(iii) దుష్టులకు ప్రకృతి సిద్ధముగా వచ్చు లక్షణాలేవి? [2]

(iv) కృశించిన సింహము ప్రవర్తన ఏవిధంగా ఉండును? అవివేకుడైన వాడు పెక్కు విధములుగా నాశనము చెంది ఎట్లు పతనమగును? [5]

**Question 8** [10]

దుర్యోధనుని చెఱ నుండి విడిపింపుమన్న మాటకు భీముడు, ఇచ్చిన సమధానం ఏమి? దానికి ధర్మరాజు భీముని ఏ విధంగా అనునయించి ఒప్పింప చేసాడు?

**Question 9** [10]

'సత్యము' యొక్క విశిష్టతను శకుంతల దుష్యంతునకు వివరించిన పద్ధతిని తెలుపుము.

## వారసత్వం (VARASATVAM)

**Question 10**

ఈ క్రింది వాక్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము

'భానునూ, ఆమె కూతుర్నీ, ఆ చేత్తోనే శాస్త్రినీ ఇంట్లో నుంచి వెళ్లగొట్టడానికి కంకణము కట్టుకున్న దుర్గాంబ ఆకస్మికంగా ఆ కంకణం విప్పేసుకుంది. ఆవిడ ప్రారంభించిన వ్రతం ఫలోన్ముఖం కానున్న సమయంలో ఆ పని బొత్తిగా తలవని తలంపుగా జరిగిపోయింది. భాను కోసం వేరే ఇల్లు చూడడం కూడ అయిపోయింది'

(i) షాపింగ్ కి దుర్గాంబ ఎక్కడికి వెళ్ళింది? [1]

(ii) ఎవరెవరు షాపింగ్ వెళ్లారు, ఎవరిని చూడటం తటస్థించింది? [2]

(iii) కేవల్రామ్స్ నౌకర్ల సమక్షమంలో సుందరమ్మగారు ఏం తెలుసుకుంది? ఏమన్నది? [2]

(iv) దుర్గాంబ భానును వెళ్ళగొట్టాలనే ఆలోచన గురించి పునరాలోచించాల్సి వచ్చుటకు ఆమెలో రేగిన భావాలేవో తెలుపు ? [5]

**Question 11** [10]

సుదర్శనం భాను జీవితాన్ని ఎట్లు ప్రభావితం చేశాడో వివరింపుము.

**Question 12** [10]

వారసత్వ నవలలో శాస్త్రి పాత్రను విశ్లేషించుము.

## ధర్మ విజయము (DHARMA VIJAYAM)

**Question 13**

ఈ క్రింది వాక్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము

"ఆహా! మిత్రమా, కర్ణుడు లేకున్న సుయోధనుడు లేడు"

(i) పై మాటలు ఎవరు ఎవరితో అనినారు? [1]

(ii) శకుని పాండవుల శౌర్యమును ఏ విధంగా వివరించాడు? [2]

(iii) భీష్మ ద్రోణులిద్దరి కన్నా తాను గొప్ప శూరుడుని ఏ విధంగా కర్ణుడు చెప్పాడు? [2]

(iv) దృతరాష్ట్రుడు, రాజ్యమిస్తానన్నా ధర్మరాజు స్వీకరించడని పలికి, శకుని ధర్మరాజు గుణ గుణములను ఏ విధంగా వర్ణించెను? [5]

**Question 14** [10]

ధర్మ విజయము నాటకములో కర్ణుని పాత్ర చిత్రణ చేయుము.

**Question 15** [10]

"భీముడు ద్రౌపదిని మిక్కిలి అభిమానించేవాడు" - ఈ వాక్యాన్ని నాటకములో ఉన్న సందర్భములతో సమర్థించుము.

---